కర్నూలు | నంద్యాల
వార్త
21 డిసెంబర్ , 2024 శనివారం పేజీలు 4

# ఓర్వకల్లులో రూ.14 వేల కోట్ల పెట్టబడులు : రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ.14 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ మరియు ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయినట్లు మం త్రి భరత్ తెలిపారు. రాయలసీమలో ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హాబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమావేశంలో పెట్టుబడిదారలతో చర్చించినట్లు తెలిపారు. జనవరి రెండవ వారంలో సిఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయు చేసుకోనున్నట్లు తెలిపారు. ఈప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. సిఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతందని మంత్రి భరత్ పేర్కొన్నారు. అవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి తెలిపారు.

## వైభవంగా..
# శ్రీ చౌడేశ్వరిమాత పల్లకిసేవ..!

**బనగానపల్లె, డిసెంబర్20, ప్రభాతవార్త:**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుండే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ పరిసరాల్లో వైభవంగా పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం అమ్మవారికి పల్లకిసేవ, సహస్ర దీపాలంకరణ, ఉయ్యాల సేవ అంగరంగ వైభవంగా, మంగళవాయిద్యాల, వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అర్చకులు భక్తులకు అందజేశ్వారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు, మాలధారులు పాల్గొన్నారు.



## వేళ పాలలు పాటించని..
# అంగన్‌వాడీ సెంటర్లు..!




- మధ్యాహ్నం 12.00 గంటలు దాటినా.. తెరుచుకోని సెంటర్లు
- కొరవడిన ఐసిడిఎస్ అధికారులు సూపర్‌వైజర్ల పర్యవేక్షణ ..!

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణతో సాగే.. అంగన్ వాడీ సెంటర్ల పాలన గాడితప్పతోంది. సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పాలక ప్రభుత్వాల ఆశయాలు నీరి గారిపోతున్నాయి. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ఆటపాటల ద్వారా విద్యను ప్రారంభించి అక్కడి నుంచి ప్రాథమిక స్థాయి విద్యకు దగ్గర చేసేందుకు ఏర్పాటు చేసిన అంగన్ వాడీ సెంటర్ల నిర్వహణ ప్రాజెక్టు స్థాయిలో పనిచేసే అధికారులు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లేక పోవడంతో అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ ఆడింది ఆట పాడింది పాటగా తయారయ్యాయి. ప్రతి రోజు ప్రాజెక్టు స్థాయి అధికారితో పాటు ఇక్కడ ఉన్న ఆరు మంది అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉన్నప్పటికీ వారంతా కనీసం మొక్కుబడిగా కూడా పర్యవేక్షణలు లేక పోవడం శోచనీయం. ఇలా తయారవుతున్నా యనడానికి ఉదాహరణగా కోడుమూరు పట్టణంలో ఉండే అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ అద్దంపడుతోంది.

3లో

**కోడుమూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
పట్టణంలోని 3వ అంగన్‌వాడీ సెంటర్ మధ్యాహ్నం 12.00 గంటలు దాటినా సెంటర్ తేరుచుకోక పోవడంలేదని ఆ సెంటర్ పరిధిలో ఉండే స్థానికులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం గమనార్హం. విచిత్రమేమంటే సెంటర్‌కు అంగన్‌వాడీ వర క్రర్లు, హెల్పర్లు రాకపోయినా సెంటర్‌లో విద్యనభ్యసించే పిల్లపాపలు అక్కడికి చేరుకోవడం కొసమేరుపు. ఈ సెంటర్లు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుంచి 4.00 గంటల వరకు పాటించాల్సి ఉండగా ఆ సమయాలు ఇక్కడ ఏ సెంటర్లు పాటించడం లేదని తెలుస్తోంది. ఇలా అంగన్ వాడీ సెంటర్లలో పనిచేసే అంగన్‌వాడీలు సమయానుబావం పాటంచక పోవడంతో సెంటర్ నిర్వహణ అస్థవ్యస్థంగా తయారైందని చిన్నారుల తల్లీదండ్రులు ఆరోపిస్తున్నారు.

**పక్కదారి పట్టుతున్న పౌస్టికాహారాలు :** అంగన్ సెంటర్‌లో విద్యనభ్యసించే చిన్నారులకు ప్రతి రోజు అందించాల్సిన పౌస్టికాహారాలు పక్కదారి పట్టుతుందన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. ఒక్కొక్క సెంటర్‌లో 20 మంది దాకా పిల్లలు ఉండాల్సి ఉండగా ఇక్కడ ఉన్న ఏ సెంటర్‌లో కూడా పట్టుమని ఐదు మంది పిల్లలు లేక పోయినా అంగన్‌వాడీ వర్కర్ల మాయజాలంతో తప్పుడు హాజర్సను నమోదు చేసి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు స్వాహా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# మా పాఠశాల 'స్టైలే' వేరు..!



- పైసలు కొట్టు..పాఠం బట్టికొట్టు..
- మౌంట్ కార్మెల్ పాఠశాలలో పైసమే పరమాత్మ అంటున్న యాజమాన్యం..
- ఫీజు ముందు చెల్లించలేదని చిన్నారిని చితిక బాదిన హెచ్‌ఎం..
- మౌంట్ కార్మెల్ పాఠశాలపై డిఈవోకు ఫిర్యాదు చేసిన బాలిక తల్లిదండ్రులు..

మా పాఠశాలలో చేరాలంటే ముందుగానే పైసలు చెల్లించాలి.. మా 'స్టైలే' వేరుగా ఉంటాయని ఫీజు కట్టు బడిలో పాఠం పట్టు అనే రీతిలోప్రైవేట్ పాఠశాలలు కొనసాగున్నాయి. ఇందులో భాగంగానే..

**కోసిగి, డిసెంబరు 20, ప్రభాతవార్త**
కోసిగిలో ఏర్పాటు చేసిన మౌంట్ కార్మెల్ పాఠశాలలో యాజమాన్యం పని తీరుపట్ల పిల్లల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు..కాగా ఈ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పందికోన మౌనిక అనే బాలిక బడిబస్సు ఫీజు చెల్లించలేదని బాలికను చితికబాదిన సంఘటన చోటు చేసుకుంది..పందికోన నాగేష్ కుమార్తె మౌనిక పాఠశాలలో ఆరో తరగతిచదువుతుంది..రోజు పాఠశాలకు బడి బస్సులో వస్తుండేది..ప్రతినెల 25న బడి బస్సుకు సంబందించి ఫీజులను తండ్రి నాగేష్ చెల్లించేవారు..ఈ నెలఅంత సమయం బడి బస్సు ఫీజు చెల్లించే గడువు ఉన్నప్పటికి 17వ తేదినే బడిబస్సు ఫీజు చెల్లించాలని చిన్నారిని అదే పాఠశాల హెచ్‌ఎం.చితికిబాదాడు..చేతులకు, మోచేతులకు బత్తెం దెబ్బలు భారీగా తగలడంతో ఆ బాలిక ఇక చదువు వద్దు నేను పాఠశాలకు వెళ్లనంటూ ఇంట్లోనేఉండడంతో గమనించిన తండ్రి నాగేశ్ ఏమి జరిగిందని వాకాబు చేయగా చిన్నారి మౌనిక చేతులు ఎర్రగా కందిపోవడంతో పాటు చెంపలపై, మోచేతులపై తీవ్రమైన గాయాలు ఉండడం గమనించాడు.. పాఠశాలలో ఏమి జరిగిందని తన కుమార్తెను అడుగగా బస్సు ఫీజు విషయం గురించిచెప్పడంతో ఈ విషయం తెలుసుకునేందుకు తండ్రి నాగేశ్ మౌంట్ కార్మెల్ పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీసాడు.. బడిబస్సు ఫీజుచెల్లించేందుకు ఇంకా గడువు ఉందని అప్పుడే బలవంతంగా ఎలా వసూలు చేస్తారని అడిగాడు.. దీంతో పాఠశాల యాజమాన్యం నాగేశ్‌కునిర్లక్ష్యంగా జవాబు ఇస్తూ మా పాఠశాల స్టైలే వేరు..పైసలు ముందుగానే ఇస్తేనే పాఠాలు బట్టిపట్టిస్తామని చెప్పడంతో బాలిక తండ్రి నిర్ఘాంతంఅయ్యాడు..చదువులు నేర్చుకోవాలంటే మౌంట్ కార్మెల్ పాఠశాలలో చదువులు కాస్టలీగా ఉంటుందని చెప్పడం జరిగిందని బాలిక తండ్రి పందికోన నాగేశ్ తెలిపారు..ఈ విషయంలో తన కుమార్తెకు జరిగిన సంఘటనకు సంబందించి శుక్రవారం కోసిగికి వచ్చిన జిల్లా విద్యాధికారి సామేల్‌పాల్‌కు బాలిక తల్లిదండ్రులు నాగేశ్,రాణిలు మౌంట్ కార్మెల్ పాఠశాలపై ఫిర్యాదు చేసారు.. ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని, ప్రత్యేక దినాలలో పిల్లల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇలా ఇవ్వని పిల్లలకు టీసీలు ఇచ్చి పంపుతామని భయపెడుతున్నట్లు తండ్రి నాగేశ్ డిఈవో సామేల్‌పాల్‌కు ఫిర్యాదు చేసారు..ఫిర్యాదు తీసుకున్న డీఈవో మౌంట్ కార్మెల్ పాఠశాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు..




# మున్సిపాలిటీ.. రూటే సపరేటు..!

- అద్దె వాహనములకు మున్సిపల్ ఉద్యోగులు డ్రైవర్లా..!
- వాహనాల యజమానులు అంటే మున్సిపాలిటీకి ఎందుకంత ప్రేమ..
- అప్పుల్లో మున్సిపాలిటీ అంటారు.. మరి ఇలా చేస్తే.. అప్పు కాదా సారూ...

**నంద్యాల, డిశంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీల తీరు ఒకటైతే నంద్యాల మున్సిపాలిటీ తీరు మాత్రం చాలా వెరైటీగా ఉంటుంది. ఇక్కడ ఏది చేసినా అంతా గోప్యంతో పాటు కౌన్సిల్ సమావేశాల్లో కూడా అంత విచిత్రంగా జరుగుతూ ఉంటుంది. ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికారుల లీలలు చెప్పనక్కర్లేదు. ఉన్నవాడికి అరిటాకుల్లో లేని వాడికి కంచంలో అనే రీతిలో కాసులు ఇస్తే నిమిషాల మీద ఫైలు కదులుతాయి అందకపోతే ఎన్ని రోజులైనా అలా తిరుగుతూ ఉండాల్సిందే అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటన్నింటి కథ దేవుడెరుగు కానీ మున్సిపాలిటీలో రోజువారి పనులు చేయడానికి నియమించుకున్న సిబ్బందిని ప్రైవేటు వాహనాలకు డ్రైవర్లుగా వెళుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో అధికారులు చైర్ పర్సన్ కు ప్రైవేటు వాహనాలను వాడుకుంటున్నారు. చైర్ పర్సన్ కు అద్దె వాహనాలకు ప్రభుత్వ నిబంధనలో మేరకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంలో ఏర్పాటు చేశారు. అయితే అద్దె వాహనాలను నడపడానికి మున్సిపల్ సిబ్బంది వెళ్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండికోట్టుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అద్దె వాహనాలకు డ్రైవర్ల జీతాలు వాహన ఇంధనం మరియు ఇతర ఖర్చులతో కలిపి ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కానీ అద్దె వాహనాలకు మున్సిపల్ డ్రైవర్లను నియమించి మున్సిపాలిటీ ఆదాయానికి యదేచ్ఛగా గండి కొడుతున్నారని విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. బయట మార్కెట్లో ఒక డ్రైవర్ కు సుమారు రోజుకు 1000 రూపాయలతో పాటు ఆరోజు భత్తాతో కలిపి దాదాపు రోజుకు సుమారు 1500 ఖర్చు అవుతుంది. అంటే దీనిని బట్టి చూస్తే నెలకు 30000 గా డ్రైవర్ కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఏకంగా మున్సిపాలిటీ ఆదాయాన్ని నిర్వీర్యం చేస్తూ సిబ్బంది అద్దె వాహనాలకు డ్రైవర్లుగా పంపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క వాహనానికి 35000 ఇస్తుండగా వాహనాల ఇంధనం డ్రైవర్ జీతం రెండూ పోయి యజమానులకు అధిక మొత్తం వస్తుండడంతో అధికారులకు కూడా వారు అడిగినంత యజమానుల ద్వారా చేరుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో ఔట్సోర్సు సిబ్బందితో సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో శానిటేషన్ ఇంజనీరింగ్ తదితర పనులను చేయించుకోవలసిన వారు ప్రైవేటు వాహనాలకు డ్రైవర్లుగా మారి పోయారని వాదనలు ఉన్నాయి. దీంతో మున్సిపాలిటీలో చాలా పనులు నిలిచిపోతున్నాయని సిబ్బంది ప్రత్యక్షంగా అంటున్నారు. ఇక్కడ జరుగుతున్న తీరుపై న్యాయ శాఖ మంత్రి కుమారుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే.. మున్సిపాలిటీలో అంత ఒక మాయగా కనిపిస్తోంది..!

# హెల్మెట్ తప్పక ధరించండి : ఎస్పీ బిందు మాధవ్

: హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం.

**కర్నూలు డిసెంబర్ 20 ప్రభాతవార్త:**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. హెల్మెట్ ధరించడంతో ప్రమాదాలలో రక్షణ చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హెల్మెట్ ధరించడం పై కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... హెల్మెట్ ధరించడం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకే కర్నూలు ట్రాఫిక్ పోలీసులతో అవగాహన ర్యాలీ చేపట్టామన్నారు. జాతీయ , రాష్ట్ర రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే మరణిస్తున్నారన్నారు. బైక్ లు నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహానాలు నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య, చంద్రబాబునాయుడు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డిఐజి కోయ ప్రవీణ్ అభినందనలు

: అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో జయకేతనం
: ప్రతిభ కనబరచిన... రైమ్స్ అకాడమీ విద్యార్థులు.



**కర్నూలు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరచిన రైమ్స్ అకాడమి విద్యార్థులను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని, ఇంకా ఉన్నత శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల (డిసెంబర్) 14, 15 వ తేదీలలో న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రపంచస్థాయి అబాకస్ మెంటల్ అర్థమేటిక్ పోటీల్లో 30 పైగా దేశాల నుండి 6 వేల మంది పై గా విద్యార్థులు పాల్గొన్నారు. కర్నూలు రైమ్స్ అకాడమీకి చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 32 మంది ప్రతిభ కనబరిచారు. 6 మంది చాంపియన్స్ , 8 మంది ఫస్ట్ రన్నరప్, 4 గురు సెకండ్ రన్నరప్, 12 మంది థర్డ్ రన్నరప్, ఇద్దరు ఫోర్త్ రన్నరప్ గా నిలిచారు. ఢిల్లీ వేదికలో ఈ ట్రోఫిలను సాధించారని రైమ్స్ అకాడమి డైరెక్టర్స్ రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో రైమ్స్ అకాడమి డైరెక్టర్ రూప, అధ్యాపకులు యమున, జయశ్రీ, భార్గవి, అర్షియ, మోనిక ఉన్నారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు...
# ప్రభుత్వ ఫలాలు అందాలి..

**కర్నూలు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
విద్యారంగంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి అందవలసిన ప్రభుత్వ పథకాలు అందేలాగా చూడడం అధ్యాపకుల బాధ్యత అని డీఈఓ శామ్యూల్ పాల్ పేర్కొన్నారు. కర్నూలు హార్ట్ ఫౌండేషన్ లో ఒక్క రోజు జిల్లా లోని మండల విద్యాశాఖ అధికారులతో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ లోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అందవలసిన ప్రభుత్వ ఫలాలు అందించడంలో ఎం ఈ ఓ లు వారి పట్ల దయతో ఉదాసినంగా ఉండాలన్నారు . వారితో మాట్లాడితే ధైర్యం గా ఉంటారు. అంతే కాకుండా తోటి పిల్లలకు, కుటుంబ సభ్యులకు భారం అయ్యామనే భావన ఎక్కువ గా ఉంటుంది. వారికి మానసిక ధైర్యం నింపే భాద్యత తీసుకోవాలని పలు సూచనలు చేశారు. స్టేట్ ఐ ఈ కోఆర్డినేటర్ కల్పన మాట్లాడుతూ పిల్లలకు 21 రకముల వైకల్యములు ఉంటాయన్నారు. జఅవి ఏ విధంగా పిల్లలకు వస్తాయి అలాగే వాటిని ఎలాగా గుర్తించి ప్రత్యేక అవసరత అవసరతలు కలిగిన పిల్లలను క్రమముగా ఫిజియోథెరపిస్టులు మరియు ఐ ఆర్ పి ల ఫ వైద్య సదుపాయాలు అందించి అలాగే ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన పథకాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెగ్యులర్ విజిట్ లో భాగంగా వీరి అవసరాలు కూడా తీర్చాలన్నారు అంతే కాకుండా అవసరమైతే పిల్లల తల్లిదండ్రుల తో మాట్లాడుతూ వారిని అందరితో సమానంగా చూసుకోవాలని, ఎస్కార్ట్ అలవెన్సు అందుతున్నాయా లేదా అనే వివరాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ కోఆర్డినేటర్ జి సురేష్ రాజు మరియు జిల్లా సమగ్ర శిక్ష అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# వినియోగదారుల రక్షణపై అవగాహన ర్యాలీ

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కన్స్యూమర్ ప్రొటెక్షన్ డే ర్యాలీ కళాశాల సిఈఓ తిరుమల రెడ్డి అధ్యక్షతన జిల్లా వినియోగదారుల పరిరక్షణ ఆధ్వర్యంలో తహశీల్దార్ శేషఫణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ దీక్ష జూనియర్ కళాశాల నుండి వైఎస్ఆర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ 1986 డిసెంబర్ 24న భారత ప్రభుత్వం వినియోగదారుల పరిరక్షణ చట్టం ఏర్పటు చేసిందన్నారు. దీని ఫలితంగా వినియోగదారుల ప్రయోజనాలు, వారి హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల రక్షణ గురించి అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 18వ తేది నుండి డిసెంబర్ 24 వరకు డిస్టిక్ ప్రొటెక్షన్ కన్స్యూమర్ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ కలసి వివిధ కళాశాల విద్యార్థుల ఆధ ్వర్యంలో ప్రజలకు నేషనల్ కన్స్యూమర్ డే వీక్లీ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో నదీమ్ హుస్సేన్, శివ మోహన్ రెడ్డి, మహేష్, లక్ష్మన్న, మోహన్ బాబు, రహమతుల్లా తదితరులు పాల్గోన్నారు.



# శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో ప్రాధమిక సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర 20, ప్రబాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో పిబ్రవరి19 నుండి మార్చి1వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై శుక్రవారంనాడు దేవస్థానం కార్యలయ పరిపాలన భవనంలో దేవస్థానం కార్యనిర్వహాణాదికారి యం.శ్రీనివాసరావు ఆధ్యక్షతన ప్రాధమిక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంనకు దేవస్థానం యూనిట్ అధికారులు,ఇంజనీరింగు అధికారులు, పర్యవేక్షకులు,మరియు వైధికకమిటి,శ్రీశైలం మండలం తహాశీల్దార్ కె.వి.శ్రీనివాసులు,అటవీశాఖ రేంజ్ ఆధికారి సుభాష్‌రెడ్డి,మండల ప్రాధమిక వైధ్యశాల వైధ్యురాలు ఆర్.శ్రీవాణి,స్థానిక పోలిస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ.గురవయ్య,అపోలో వైధ్యులు శశిధర్ తదితరులు పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఈఓ యం.శ్రీనివాసరావు మాట్లడుతూ జిల్లా యంత్రాంగం సహయ సహకారంతో మహాశివారాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏర్పాట్లన్ని సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.అదే విదంగా ఆయా విభాగాల వారిగా కూలంకుషంగా చర్చించారు.వైదిక సిబ్బంది మరియు ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే ఆయా కైంకర్యాలన్నింటిని ఎలాంటి లోటు లేకుండా సంప్రదాయ బద్ధంగా జరిపించలన్నారు.ఉత్సవాల యందు ఆయా కైంకర్యాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ముఖ్యంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు,జ్యోతిర్మిడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు మొదలైనవాటి గురించి పలు ఆదేశాలు జారి చేసారు.బ్రహ్మోత్సవాలలో ట్రాపిక్ నిలిచిపోవడంలాంటి అంతరాయాలు లేకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రతావిబాగాన్ని ఆదేశించారు. ఉత్సవాలలో పండుగ వాతవరణం ఉండే విధంగా విద్యుద్ధికరణ ఉండాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విబాగాన్ని ఆదేశించారు.భక్తులను అలరించే విదంగా దార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మహాశివారాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా విజయవంతం చేయాలని అధికారులను కోరారు.

## నోటి క్యాన్సర్ తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స తేలిక అవుతుంది



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నోటి క్యాన్సర్ పుండుగా మొదలవుతుందని అదే తగ్గిపోతుందిలే అని నిర్లక్ష్యం చేస్తుంటాం. తొలి దశలోనే గుర్తిస్తే చికిత్స తేలిక అవుతుందని బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిని హేమలత అన్నారు. శుక్రవారం నగరంలోని జోహరాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని దర్గా వీధిలో అసంక్రమిత వ్యాధులను గుర్తించే క్రమంలో ఇంటింటా జరుగుతున్న ప్రక్రియను రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిని హేమలత వైద్యాధికారి డా.మౌనికతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా హేమలత మాట్లాడుతూ నోటి క్యాన్సర్‌ను ముందే గుర్తించడం కీలకమని తెలిపారు. నోటిలోని ఏదైనా భాగంలో పెదవులు, నాలుక మొక్క చివరి భాగం చిగుళ్లు, నాలుక బుగ్గలు వంటి వాటిలో నొప్పి, పుండు, ఎరుపు లేదా నోటిలోపల తెల్లగా ఉండడం లక్షణాలు గల వారిని స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా క్యాన్సర్ ముప్పు నుండి తప్పించవచ్చన్నారు. కార్యక్రమంలో డా.మౌనిక, డైస్ మేనేజర్ ఇర్ఫాన్, ఆరోగ్యకార్యకర్త వీనిలా, ఆశా కార్యకర్త రజిత, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ఎన్నో ప్రయోజనాలు



**దేవనకొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని విద్యుత్ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టర్లు మల్లెపల్లి రంగడు,అంజిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దేవనకొండలో పాత మీటర్లను తొలగించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు బిల్లులు తగ్గించడానికి ఉపయోగపడతాయన్నారు. చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో (ఆదానీ కంపెనీ) మండలంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో గోశాల మరియు గుడి ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం మరియు అమావాస్యకి అభిషేకాలు,హోమాలు జరుగునని తెలిపారు.

## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది



**చిప్పగిరి,డిసెంబరు 20,ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చిప్పగిరి మండల నోడల్ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ ఆద్వర్యంలో రైతులతో కలిసి తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా నోడల్ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు సర్వే నంబర్లు తప్పుఒప్పులున్నా అర్జీ రూపంలో అందజేస్తే వాటిని సరిచేయడంతో ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. అలాగే ఆన్‌లైన్ అడంగల్ ఎక్కించడకుండ సమస్యలు భూములకు సంబంధించి ఉంటే వాటిని కూడా అర్జీల రూపంలో అందచేస్తే పరిష్కారం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో తారీకుల వారిగా రీసర్వే నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్,సీనియర్ సర్వేయర్ నారాయణ,ఎండోమెంట్ అధికారి రంగస్వామి,సచివాలయ సర్వేయర్ ఎం సురేష్,వీఆర్‌ఓలు రంగన్న,మల్లికార్జున,టిడిపి నాయకులు తిమ్మాపురం నాగిరెడ్డి,లక్ష్మన్న, చంద్రశేఖర్, గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం - సిపిఎం



**పగిడ్యాల, డిశంబరు 20,ప్రభాతవార్త:** పగిడ్యాల సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండులో కేంద్రహోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఉశేనమ్మ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా ఎగతాళిచేస్తూ ఆహంకారపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా వెంకటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోలులో రూ.వేల కోట్లరూపాయలు అవినీతికి పాల్పడిన ఆదానిని వెనకేసుకొచ్చి పార్లమెంటులో ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక చర్చను పక్కదారి పట్టించడానికి ఈమార్గం ఎంచుకున్నారనీ అగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించడమేఅన్నారు. హోమంత్రి వ్యాఖ్యలను ప్రధానమంత్రి సమర్ధించడం సిగ్గుచేటనీ, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ మొదటి నుండి రాజ్యాంగ పట్ల వ్యతిరేకంగా ఉన్నాయనీ మనువాద రాజ్యాంగాన్ని తీసుకునిరావడానికి ప్రయత్నిస్తున్నారనీ విమర్శించారు. అంబేద్కర్ గురించి కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజలమనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉన్నాయనా న్నరు. తక్షణమే అమిత్‌షా రాజీనామా చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళ ఉధృతం చేస్తామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.బాబు, తిక్కస్వామి, ప్రజాసంఘాల నాయకులు పక్కీరయ్య, నర్సింహులు, చిన్న అదుర్స్, తెలుగు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి**




**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నగరపాలకకు చెందిన క్రీడా ప్రాంగణాలను లీజుదారులు పరిశుభ్రంగా ఉంచాలని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ సూచించారు. శుక్రవారం జోహరాపురం రహదారిలో ఉన్న ఇండోర్‌స్టేడియం స్కేటింగ్ రింక్‌లను అదనపు కమిషనర్ పరిశీలించారు. వాటి పన్ను లీజు బకాయిలపై ఆరాతీశారు. సకాలంలో నగరపాలకకు పన్ను, లీజు రుసుములను చెల్లించాలని, లీజుకు తీసుకున్న ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఓ జునైద్, ఆర్‌ఐ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో డ్రగ్ అబ్యూస్, సైబర్ నేరాలపై అవగాహన



**కర్నూలు విద్య, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** యువజన సర్వీసుల శాఖ సెట్కూరు ఆద్వర్యంలో స్థానిక మైపర్ ఫార్మసీ కళాశాల ఏ క్యాంపు నందు మత్తు పదార్థాల వినియోగం వాటి అనర్థాలు, మహిళలపై లైంగిక వేదింపులు, మహిళలు, అండ్ బాలికల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా డిఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం మనకు మార్గదర్శకం చేస్తుంటారని తల్లిదండ్రులకు తలవంపులు తెచ్చే పనులు చేయవద్దని ప్రేమ, చెడు స్నేహాలు, మద్యపానం మొదలగు వాటికి దూరంగా ఉండాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ సిఐ రాజేంద్రప్రసాద్, సిఐ విజయలక్ష్మిలు మాట్లాడుతూ బాలికలు, మహిళలు విపత్కర పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా తిరగబడాలని సైబర్ నేరాలు, డ్రగ్ వలన అనర్థాలు మొదలగువాటిపై విపులంగా వివరించారు. తదుపరి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం మహిళలపై లైంగిక వేదింపులు, సైబర్ క్రైం నేరాలు ఎక్కువ అయ్యాయని ముఖ్యంగా విద్యార్థులు యువత ఎక్కువ బలి అవుతున్నారని అందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, సెట్కూరు సిఈఓ దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, సెట్కూరు సిబ్బంది శ్యాంబాబు, శ్రీనివాససింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు మాటపై నిలవాలి

**-సమగ్ర సర్వేచేసి ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడాలి**



**కర్నూలు రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** కర్నూలు చుట్టు ఉన్న ప్రభుత్వ భూములు, వాగులు, చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన మాటపై నిలిచి సమగ్ర సర్వేచేసి ప్రభుత్వ భూములను, వాగులను, చెరువులను కబ్జాల నుండి కాపాడాలని పట్టణ పౌర సంక్షేమ నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, న్యాయవాది చంద్రశేఖర్, నాగరాజు, షేక్ అన్వర్ బాషాలు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పిపిఎస్ఎస్ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో పలు కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు బి తాండ్రపాడు చెరువు ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ భూములను గుర్తించి కాపాడాలని కలెక్టరు అదేశాలు ఇవ్వడం అభినంద నీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ కబ్జాలపై స్పందిస్తున్నట్టుగానే కర్నూలు చుట్టు జరిగిన కబ్జాలపై కూడ కూటమి ప్రభుత్వంలోని పాలకులు స్పందించాలని కోరారు. బి తాండ్రపాడు చెరువు, ప్రభుత్వ భూములు వాగులు మొత్తం కలిపి 100 ఎకరాల వరకు ఉన్నట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వ భూములు, చెరువుల కబ్జాల గురించి కొందరు అధికారులు వాస్తవాలు ప్రజలకు తెలియకుండా దాస్తున్నారన్నారు. కబ్జాలను అరికట్టి రాబోయే తరానికి చెరువులు, ప్రభుత్వ భూములు ఉపయోగపడేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈపర్యటనలో సభ్యులతో పాటు వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాసులు, సివి వర్మ, ఎన్ మద్దిలేటి, ఎండి యూనుస్, ఎన్ పీటర్, బి వన్నూర్ సాహెబ్ బి నాగేంద్ర, ఎన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరమాన్‌దొడ్డి గ్రామ సమస్యలు పరిష్కరించండి



**మంత్రాలయం,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో నెలకొన్న గ్రామ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు భాస్కర్‌యాదవ్ అన్నారు.శుక్రవారం ఎంపిడిఓ శోభారాణికి వినతిపత్రం అందజేశారు.ఈసందర్బ:గా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతనెల రోజులుగా తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు.పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.అదేవిధంగా హౌసింగ్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు,కావున లబ్ధిదారులకు వెంటనే హౌసింగ్ బిల్లులు మంజూరు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.ఎగ్జిబిషన్ ప్రారంభించిన టి.డి.పి.నాయకుడు

**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్పీజీ గ్రౌండ్ ఆవరణంలో ప్రభాకర్ ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన పి.ఆర్.ఎగ్జిబిషన్‌ను టిడిపిరాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు భారీ బాహుబలి సెట్టింగ్‌లతో దూరప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ పి.ఆర్.ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని, చిన్న పిల్లలు, పెద్దలు అందరూ ఆహ్లాదకరంగా ఆడుకునే వస్తువులుకూడా ఉండడం వలన ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇన్‌చార్జ్ టిడిపి నాయకుడు యూ.ఎబినైజర్,దేవనగర్ ప్రభాకర్,ఉప్పరి సురేష్, జోసఫ్, దీపక్‌రెడ్డి, టి.బుగ్గరాముడు, స్టార్ సోసైటి జి.సుబ్బరాయుడు, పృద్విరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు

**:- టిడిపి నాయకులు తిమ్మాపురం నాగిరెడ్డి**



**చిప్పగిరి,డిసెంబరు 20,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని టిడిపి సీనియర్ నాయకులు తిమ్మాపురం నాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిమ్మాపురం గ్రామంలో రూ.10లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా ఊపందుకున్నాయి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సహకారంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సహకారంతో గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు ముమ్ముందు కూడా చేస్తామని అశాభావం వ్యక్తం చేశారు. సిసిరోడ్లను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మన్న,రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు

**దేవనకొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త:** నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం పట్ల నిరంతర పోరాటాలు కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ 9వ మండల మహాసభ మండల అధ్యక్షులు ఎం రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రవికుమార్,రామాంజి,పరమేష్‌నరేష్, మద్దిలేటి,భాస్కర్, రమేష్,వీరేష్, శ్రీనివాసులు, నరసింహులు,మహబూబ్ భాషా,రాహుల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులుగా ఎం రామాంజనేయులు,ఉపాధ్యక్షులుగా అశోక్,నరేష్, రమేష్,వీరేష్, రమేష్,మండల కార్యదర్శిగా బి రవికుమార్, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, భాస్కర్, మహబూబ్ భాషా, కోశాధికారిగా ఎం పరమేష్‌లతో పాటు 21మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## తూడిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు

**జూపాడుబంగ్లా,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో రెవెన్యూ అధికారులు 6వ గ్రామ సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం ఆయిదు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ఆరు సదస్సులలో మొత్తం 54 అర్జీలు వివిధ రకాల భూ సమస్యలకు సంభంధించి దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ నెల 27న తర్తూరు, 31న తంగడంచ గ్రామంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్లు సత్యదీప్, సర్వేయర్ డి.అతీఫ్, వీఆర్వోలు ప్రవీణ్, సాయిబాబు, గ్రామ సర్పంచ్ బాలమద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్శిటి లైబ్రేరియన్‌గా డా.మద్దయ్య



**కర్నూలు విద్య, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి లైబ్రేరియన్‌గా డా.మద్దయ్య మాదిగ నియమితులయ్యారు. ఉప కులపతి డివిఆర్ సాయి గోపాల్ అదేశాల మేరకు కులసచివులు డా.కట్టా వెంకటేశ్వర్లు నియామకపత్రం అందజేశారు. డా.మద్దయ్య మాదిగా సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీసి ఆచార్య డివిఆర్ సాయిగోపాల్, కులసచివులు డా.కట్టా వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలుపుతూ క్లస్టర్ యూనివర్శిటిలోని మూడు గ్రంధాలయాలను ఆధునీకరించి నేటి అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా చూడాలని మద్దయ్యకు సూచించారు. అదేవిధంగా క్లస్టర్ యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్‌గా జయలక్ష్మి నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయిగోపాల్ అదేశాల మేరకు కులసచివులు డా.కట్టా వెంకటేశ్వర్లు నియామకపత్రం అందజేశారు. ఈమె కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. క్లస్టర్ యూనివర్శిటిలోని ఎన్ఎస్ఎస్ 7 యూనిట్లను బలోపేతం చేయాలని కర్నూలు, నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఎన్ఎస్ఎస్‌ను విస్తరింపజేయాలని జయలక్ష్మికి సూచించారు.

## పునర్వినియోగ ప్రక్రియ ప్లాంటును బలోపేతం చేయాలి



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నిర్మాణ రంగ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పునర్వినియోగ ప్రక్రియను బలోపేతం చేయాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. శుక్రవారం జోహరాపురం రహదారిన ఉన్న డంప్‌యార్డులోని కన్‌స్ట్రక్షన్ అండ్ డెమొలిషన్ వేస్టేజ్ (సిఎడిడబ్ల్యు) రీసైక్లింగ్ ప్లాంట్‌ను పరిశీలించి ఇటీవల చేపట్టిన మరమ్మత్తు పనులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేకూర్చే సి ఏ డబ్ల్యు రీసైక్లింగ్ ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు పలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఇది ఎంతో అవసరమని కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్న భవన నిర్మాణ కూల్చివేత వంటి నిర్మాణరంగ వ్యర్థాలను కొత్తరూపంలో పునర్వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, సూపర్‌వైజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష చేస్తున్న నాపరాతి గనుల యజమానులు

**కొలిమిగుండ్ల, డిసెంబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద శుక్రవారం గని యజమానులు, గని కార్మికులు, ఫ్యాక్టరీ యజమానులు దీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా మూలే ఉసేన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కన్సర్‌డేషన్ అమౌంట్ ఇప్పుడు గనుల లీజు యజమానుల పై భారం మోపడం జరిగిందన్నారు. నాపరాతి పరిశ్రమ అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితుల్లో ఒక్కసారిగా అంత పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాలని చెప్పడం ఎంతవరకు సమంజమసని ఆయన ప్రశ్నించారు. గని కార్మికులు, గని యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు రోడ్డు మీదకు వచ్చి దీక్ష చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం పునరాలోచించి కన్సర్‌డేషన్ ఫీజును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవ తీసుకుని గని యజమానులకు, గని కార్మికులకు, ఫ్యాక్టరీ యజమానులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఈ సందర్బంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోరుమానుపల్లె గ్రామానికి చెందిన సంజప్ప, బ్రహ్మయ్య, ఉదయ్ కుమార్, చిన్నరాముడు, శ్రీరంగయ్య, తుమ్మలపెంట గ్రామానికి చెందిన దామోదర్‌రెడ్డి, పక్కీరప్ప, బందార్లపల్లె గ్రామానికి చెందిన శివ, బాషా, లక్ష్మీనారాయణ, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గంగిరెడ్డి, చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములను పరిశీలించిన పొల్యూషన్ అధికారులు



**కొలిమిగుండ్ల, డిసెంబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల, కల్వటాల గ్రామాలకు చెందిన రైతులు తమ భూముల పై రామ్‌కో సిమెంట్ పరి శ్రమ నుండి అధికంగా దుమ్ము వస్తుండడంతో పొల్యూషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందులో భాగంగా శు క్రవారం పొల్యూషన్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారిణి జ్యోతి, వీఆర్వో ప్రసాదరెడ్డి రైతుల పొలాల వద్దకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు సుదర్శన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గూడూరు నాగేశ్వరరెడ్డి, నడిపి పెద్దయ్య, చిన్న పెద్దయ్య, నాగేశ్వరరావు, వెంకటసుబ్బమ్మ తదితర రైతులు వారికి జరిగిన నష్టం గురించి అధికారులకు వివరించారు.

## రామళ్లకోటలో దళితులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి-ఎమ్మార్పీఎస్




**వెల్దుర్తి,డిసెంబర్20,ప్రభాతవార్త:** రామళ్లకోటలో దళితులపై దాడి చేసి గ్రామబహిష్కరణ చేస్తామని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన శుక్రవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.బాధితులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాన్ని అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రామళ్లకోటలో ఈనెల13న గ్రామానికి చెందిన ప్రసాద్,అనిల్ అనే దళిత యువకులు మోటర్‌బైక్‌పై దిగువపేట కాలనీలో వేసిన సిసి రోడ్డుపై వెళ్తుండగా బిసి కులానికి చెందిన నలుగురు రోడ్డు వేసి 2 రోజులు కాలేదని ఎలా తిరుగుతారని కట్టెలు,ఇనుపరాడ్లతో కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారన్నారు.గాయాలతో తమ వారు వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చూయించుకొని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే కేసు నమోదు చేయలేదన్నారు.ఇప్పటికైనా కర్నూలు రేంజ్ డిఐజి,జిల్లా ఎస్పీ,పత్తికొండ డిఎస్పీ కల్పించుకొని దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## జి హొసళ్లిలో వివక్షతను నిర్మూలించాలి

**ఆదోని,డిసెంబరు 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జి హొసళ్లి గ్రామంలో వివక్షతను నిర్మూలించాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి తిక్కప్ప అన్నారు. శుక్రవారం గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న వివక్షతలపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారికి,డిఎస్పీ సోమన్న,డిప్యూటీ తహశీల్దార్,తాలుక సిఐ నల్లప్పలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికీ దళితులకు దేవాలయ ప్రవేశం లేక వివక్షను భరిస్తున్నారని,దీనికి తోడు గ్రామంలో జరిగే ఊరు దేవర సందర్బంగా పూజ నిర్వహణ క్రమంలో చూపుతున్న వివక్షను భరించలేకపోతున్నారని వాటిలో జోక్యం చేసుకుని వివక్ష నిర్మూలనకు కృషి చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా దేవరలో ఊరంతా దైవ నైవేద్యం కోసం కుంభాలు తీసుకుని వెళ్తారని అయితే ఊర్లో ఉన్న అన్ని సామాజిక తరగతులు నైవేద్య కుంభాలు తీసుకుని వెళ్లేదాకా దళితులు తమ కుంభాలు ముందే తయారైనా నైవేద్యానికి తీసుకుని వెళ్లడానికి వీలులేని వివక్ష కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఈ నెల 24,25వ తేదీల్లో ఊరు దేవర జరుగుతుందని ఈ దేవర సందర్బంగా ఎలాంటి వివక్షకు తావు లేకుండా దళితులకు అందరితో పాటు సమానంగా నైవేద్యాలు తీసుకువెళ్లడానికి అవకాశాలు కల్పించాలన్నారు. దళితుల పట్ల చూపుతున్న వివక్షను నిర్మూలించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు లక్ష్మన్న,డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్,కెవిపిఎస్ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు సురేష్,రమేష్,కమిటీ సభ్యులు రాఘవయ్య,వీరేష్,మల్లికార్జున,చిన్న రాఘవయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత మహోత్సవం..రైతు సమ్మేళనంపై అవగాహన



**పత్తికొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త:** స్టేట్‌బ్యాంక్ ఆవరణలో శుక్రవారం బ్యాంక్ మేనేజర్ గోపాలకృష్ణ,ఫీల్డ్ ఆఫీసర్ జానకిరాముడు,అకౌంటెంట్ ఖాదర్‌భాషా,కోఆర్డినేటర్ మునిస్వామిలు అన్నదాత మహోత్సవం రైతు సమ్మేళనంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ఐదెకరాలు ఉన్న రైతులకు మాట్ కేస్ లోన్‌లు,కౌలు రైతులకు లోన్లు లైఫ్ ఇన్సూరెన్స్ బ్యాంకులో ప్రతి అకౌంట్‌దారులకు ఇన్సూరెన్స్ క్లయిమ్ అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## వైసిపి రైతువిభాగం జిల్లా అధ్యక్షుడుగా రవిచంద్రారెడ్డి



**పెద్దకడుబూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త:** వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన ఆర్ రవిచంద్రారెడ్డి వైసిపి రైతువిభాగం జిల్లా అధ్యక్షుడుగా నియామితులైనట్లు వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో విలేకర్లకు తెలిఆరు. రవిచంద్రారెడ్డికి పార్టీలో జిల్లా భాద్యతలు అప్పజెప్పడంపై జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి,వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి,మాజీ రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లాఅధ్యక్ష పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,ప్రదీప్‌రెడ్డిలకు రవిచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో విష్ణు సహస్ర నామం

**ఆదోనిలీగల్, డిశంబర్20, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని నగరేశ్వర ఆలయంలో శుక్రవారం ధనుర్మాసం 5వ రోజు సందర్బంగా విష్ణు సహస్ర నామం, లక్ష్మి అష్టోత్తరం, తిరుప్పావై పాశురాలు, గోవింద నామాలు, సామూహికంగా పారాయణం చేపట్టారు. భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ అంటే ప్రేమను పంచుకోవడమే...

**- రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు**

**ఆదోనిలీగల్, డిశంబర్20, ప్రభాతవార్త;** క్రిస్మస్ అంటేనే ఒకరికి ఒకరు ప్రేమను పంచుకోవడమే అని పట్టణంలోని మండిగిరిలో ఉన్న రోమన్ కతోలిక చర్చి విచారణ గురువు, ఆదోని డీన్ రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు అన్నారు. ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం చర్చి ప్రాంగణంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ కోలా విజయరాజు మాట్లాడుతూ స్వయంగా దేవుడి తన కుమారున్ని ఈ లోకానికి పంపించడం జరిగిందన్నారు. పాపులను రక్షించడానికి క్రీస్తు ప్రభువు ఒక సామాన్యమానవుడిగా పశువుల పాకలో జన్మించాడని అన్నారు. మరియ తల్లి గర్భములో క్రీస్తు ప్రభువు జన్మించడం మానవాళికి ఆశీర్వాదకరమన్నారు. పాపులను రక్షించడానికి క్రీస్తు లోకానికి రావడం జరిగిందన్నారు. మానవులమైన మనం కూడా మనకు ఉన్నదాంట్లో మనకు చేతనైన పాఠశాల విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు, డాన్సులు చేపట్టారు. క్రీస్తు జననం గురించి నాటికలను కూడా కూడా ప్రదర్శించారు. హాజరైన భక్తులకు దాతలు రిటైర్డ్ ప్రిన్సిపాల్ లూర్దయ్య, టీచర్ అనిలా వారి కుటుంబాలు అన్నదానం చేయించారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, చర్చి యువత నవీన్, ప్రభాకర్, శాంతరాజు, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం - విద్యుత్ ఏఈ శ్రీనివాసులు

**బనగానపల్లెరూరల్, డిసెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పాతపాడు మరియు పసుపల సబ్‌స్టేషన్ పరిధిలో గల పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని బనగానపల్లె విద్యుత్ ఏఈఈ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూడవ శనివారం కావడంతో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆయా సబ్‌స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. రైతులకు శనివారం ఒక్కరోజు మాత్రమే 9గంటల ఉచిత విద్యుత్ ఉదయం 4గంటల నుండి 9గంటల వరకు(5గంటలు) తిరిగి మధ్యాహ్నం 1గంట నుండి 5గంటల(4గంటలు) వరకు త్రీ ఫేస్ సప్లయ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కావునా దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు మరియు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌తోనే అభివృద్ధి సాధ్యం

**హాలహర్వి, డిశంబర్20, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ ఉలిగమ్మ, టీడీపీ నాయకులు కాళప్ప, మాబాషాలు అన్నారు. శుక్రవారం వారు గూళ్యం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ కార్యకర్తలకు అండగా ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. వీరభద్రగౌడ్ నుంచి నియోజకవర్గంలో పార్టీ బలోపేతమవుతుందని వారు తెలిపారు. కొంతమంది గిట్టని వారు వీరభద్రగౌడ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. వీరభద్రగౌడ్ కార్యకర్తలతో డీలర్ షాపులకు డబ్బులు వసూళ్ల చేస్తున్నాడని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వారు తెలిపారు. వీరభద్రగౌడ్ నిజాయితీకి మారు పేరని చెప్పారు. వీరభద్రగౌడ్ నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని వారు కొనియాడారు. ఎవరైనా వీరభద్రగౌడ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు.

## సంకల్ప ఎరువుల దుకాణం తనిఖీ చేసిన ఎడిఏ

**కోడుమూరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని సంకల్ప ఎరువుల దుకాణంను శుక్రవారం వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు దుకాణంలోని ఎరువుల,పెస్టిసైడ్స్‌ల అమ్మకాలను పరిశీలించారు. అలాగే ఈ దుకాణం నుంచి రైతులకు విక్రయించే ఎరువుల,క్రిమిసంహారక మందుల రికార్డులను పరిశీలించారు. అనంతరం అగ్రికల్చర్ ఎడిఏ సాలురెడ్డి మాట్లాడుతూ రైతులకు విక్రయించే ఎరువులను అధిక ధరలకు విక్రయించరాదని సూచించారు. అనుమతి ఉండే మందులనే విక్రయించాలని,రైతులకు విక్రయించే వాటికి తప్పని సరిగా బిల్లులు ఉండాలని ఆదేశించారు. రసాయనక ఎరువులను ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే విక్రయించాలన్నారు. ఈ తనిఖీలో కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్‌లు ఉన్నారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఆత్మకూరు,డిసెంబర్20,ప్రభాతవార్త:** సిపిఐ శత జయంతి ఉత్సవాలను వాడవాడల ఘనంగా నిర్వహించాలని సిపిఐ తాలుక కార్యదర్శి టి.ప్రతాప్ అన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శతకోత్సవం బుక్ లెట్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కర దిశగా ఎన్నో పోరాటాలు ఆందోళనలు చేస్తుందని అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు వాడవాడల పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చాంద్‌బాషా, లల్లు, మున్సిపల్ నాయకులు బీసన్న, రూతమ్మ, ఏపి మహిళ సంఘం తాలుక కార్యదర్శి ముర్తుజాబి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యల పరిష్కారం

**- తహసీల్దార్ నజ్మాభాను**

**హాలహర్వి, డిశంబర్20, ప్రభాతవార్త;** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ నజ్మాభాను అన్నారు. శుక్రవారం మండలంలోని అర్ధగేరి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు లింగప్ప, వీరేష్, రాఘవేంద్రరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కూరులో రెవెన్యూ సదస్సు

**కోడుమూరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సదస్సులో తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ ప్రసంగించారు. రైతుల సమస్యలపై నిర్వహించే సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులకు వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జరిగిన సదస్సుల్లో గ్రామంలోని 10 మంది రైతులు పొలం సమస్యల గురించి అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి సాలురెడ్డి,అగ్రికల్చర్ అధికారి రవిప్రకాష్,రిసర్వే అధికారి క్రిష్ణమూర్తి,వీఆర్వోలు శ్రీనివాసులు,ఎల్లప్ప,నారాయణ,పాండురంగడు, గ్రామ సర్వేయర్లు రుద్రగౌడ్,రాఘవేంద్ర,సుధీర్,గీతుక,మౌనిక,శ్రీనివాసులు,వీఎఎ అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఓబుళాపురంలో.. పడకేసిన పారిశుద్ధ్యం..!



**అవుకు, డిసెంబర్20, ప్రభాతవార్త:**
అవుకు మండలం సింగనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల మజరా గ్రామమైన ఓబుళాపురంలో పారిశుద్ధ్య పనులు మరి అధ్వాన్నంగా తయారయ్యాయి. గ్రామంలో గల ప్రజలు నిత్యవసరాలకు వాడుకునే నీటిని రోడ్ల పై పోయడం వల్ల ప్రధాన వీధులు నిత్యం బురదమయంగా ఉండడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సమీపంలో గల డ్రైనేజీ కాలువ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోవడంతో నీటి సరఫరా జరగక ఎక్కడి నీరు అక్కడ నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తికి కారణమవుతున్నాయి. దీని వల్ల ప్రజలు రోగాల బారినపడుతున్నారు. ఈ డ్రైనేజీ కాలువ ప్రాథమిక పాఠశాలకు అతి సమీపంలో ఉండడం వల్ల పాఠశాలకు వచ్చే విద్యార్థులు రోగాలబారిన పడతారేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## వేళ పాలలు పాటించని.. అంగన్‌వాడీ సెంటర్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రతి రోజు సెంటర్‌లో పిల్లలకు పాటు,గుడ్లు,మధ్యాహ్నం పూట భోజనం అందించాల్సి ఉంది. అలాగే వీరితో పాటు బాలింతలు,గర్భవతులకు ప్రతి నెల 3 కేజీల బియ్యంతో పాటు ఒక లీటర్ ఆయిల్,ఒక కేజీ కందిపొప్పు,25 గుడ్లు అందించాల్సి ఉంది. ఇలాంటి వసతులు,సౌకర్యాలు అందిస్తున్న పాలక ప్రభుత్వాల లక్ష్యాలను ఇక్కడ పనిచేసే అంగన్‌వాడీలు నీరు గారుస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

## నీలి షికారిపేటలో విస్తృతంగా దాడులు

**నందికొట్కూరు,డిసెంబర్ 20,ప్రభాతవార్త:**
పట్టణంలోని నీలి షికారి పేటలో ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా దాడులు చేసి భారీ బెల్లం ఊటను ధ్వంసం చేశారు. శుక్రవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు చేసి దాదాపు 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లుగా ఎక్సైజ్ శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. పట్టణంలో కాని వివిధ గ్రామాలలో నాటు సారా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని, పదేపదే కేసులు నమోదు అయితే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి తగు చర్యలు తీసుకుంటామని, నీలి షికారీలకు నాటుసారా వలన కలిగే దుష్పరిణామాలుగురించి అలాగే చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సి.ఐ.కిసోర్. ఎస్సై జఫ్రుల్లా, సిబ్బంది ఎకర్‌నాయక్, పద్మనాభం, కృపవర కుమారి,రాజు, రామకృష్ణుడు, రామచంద్రుడు, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా సూపర్ సెవెన్ క్రికెట్ టీం సెలక్షన్

**ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త**
సూపర్ సెవెన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల-2 మైదానంలో కర్నూలు జిల్లా అండర్-16 సూపర్ సెవెన్ క్రికెట్ టీంను సెలెక్ట్ చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని అండర్-16క్రికెట్ ప్లేయర్స్‌కు ఇది సువర్ణ అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెలక్షన్‌లో పాల్గొనే క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.30లు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యనిర్వాహకులు చిన్నబాబు 9441026113,కార్యదర్శి భాస్కర్ 9052787741ను సంప్రదించాలన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**కొత్తపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని గోకవరం సర్పంచ్ కలబండి మారెన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం లింగాపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆటలలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. గ్రామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో రెండు నియోజకవర్గాలకు క్రీడాపోటీలు నిర్వహించామన్నారు. ఇందులో పాల్గొని గెలిచిన జట్టులకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు ఇవ్వనున్నామన్నారు. కార్యక్రమంలో అర్గనైజర్లు ఎం రవి, జి చిన్న దాసులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా



## అధ్యక్షుల నియామకం

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వారు నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు కాటసాని శివరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనుంబధ విభాగాల జిల్లా అధ్యక్షులు ఈపదవులకై తమపేర్లను ప్రకటించడంలో ఎంతో కృషిచేశారని ఎన్నికైన అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా వారిని శాలువ, పూలదండలతో సన్మానించారు. అనంతరం కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికైన అధ్యక్షులతో పాటు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

**బండిఆత్మకూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** భూ రీ సర్వే సమస్యల పరిష్కారానికి రెవిన్యూసదస్సులు ఏర్పాటు చేశామని బండిఆత్మకూరు తహశీల్దార్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల భూములను రీ సర్వే చేయడం జరిగిందని అయితే రీ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూసదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు భూ సమస్యలుంటే రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. సంతజూటూరులో రైతుల నుండి 6 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రహిమాన్, మండల సర్వేరు పర్విన్, గ్రామ సర్వేయర్ అరుణ్‌కుమార్, వీఆర్వో నాగేశ్వర్‌రావు, చెరువు అధ్యక్షులు భూమా రామలింగారెడ్డి, తెలుగుగంగ డబ్ల్యుయుఎ ముమ్మడి నాగశేషారెడ్డి, మోక్షేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చెరువు ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి, భూమా మహేష్, కొట్టాల శివుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా రాజంరెడ్డి సుజాతమ్మ

**బండిఆత్మకూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** వైసీపీ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండిఆత్మకూరు గ్రామానికి చెందిన రాజంరెడ్డి సుజాతమ్మను నియమిస్తు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీచేసింది. ఈసందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సుజాతమ్మ విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రంలో మహిళలకు రక్షణ

## వెంకటప్పనాయుడుపై దాడి కేసులో నిర్దోషులుగా ఆరుమంది

**దేవనకొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త**
2001లో కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడుపై బాంబులతో దాడి చేయగా ఆ దాడిలో వెంకటప్ప నాయుడు ప్రాణాలతో బయటపడ్డారు. ఆ సమయంలో విషయం తెలుసుకున్న కప్పట్రాళ్ల గ్రామస్తులు ఆగ్రహంతో వెంకటప్పనాయుడుపై దాడిచేసిన వారిపై గ్రామస్తులు తిరిగి దాడి చేయగా ఆ దాడిలో ఆరుమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో ఆదోని కోర్టు నందు 6మందికి 2012లో జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. దీనిపై వారు హైకోర్టులో అప్పీల్ చేయగా శుక్రవారం నిర్దోషులుగా తీర్పు ఇవ్వడం జరిగింది.

## అమిత్‌షాను కేంద్ర హోంమంత్రి పదవి నుండి తొలగించాలి

**ఆదోని,డిసెంబరు 20,ప్రభాతవార్త**
కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ పట్టణ సమితి కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో భీమాస్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్ పట్ల అవహేళన చేస్తూ మాట్లాడడం చాలా దారుణమన్నారు. దేశ,విదేశాలలో అంబేద్కర్ అంటే ఎంతో గౌరవం ఉందని అమిత్‌షా మాట్లాడిన మాటలు దేశప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తక్షణమే ఆయనను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు,సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్,లక్ష్మినారాయణ, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు వెంకన్న,భీమేష్,జిల్లా సమితి సభ్యులు షేక్షావలి,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు అంజిత్ గౌడ్,రమేష్,ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్,దస్తగిరి,లింగప్ప,సిపిఐ నాయకులు నాగరాజు,ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం

**తుగ్గలి,డిసెంబరు 20,ప్రభాతవార్త**
రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని తుగ్గలి తహశీల్దార్ రమాదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులో తమ దృష్టికి తెచ్చిన సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో 15అర్జీలు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ప్రతి అర్జీకి న్యాయపరమైన పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఆఫీసర్,మండల సర్వేయర్ సుధాకర్,వీఆర్ఓ కాశీ రంగస్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ ఎమ్మెల్యే,ఆర్డీఓలను కలిసిన వైకుంఠం దంపతులు

**ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త**



పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు,ఆర్డీఓ భరత్ నాయక్‌లను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతిలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఉండే ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే శ్యాంబాబు,ఆర్డీఓ భరత్ నాయక్‌లకు వివరించినట్లు తెలిపారు. ఇందుకు ఆర్డీఓ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పదవిలో ఉండి మతోన్మాదిగా మాట్లాడడం సిగ్గుచేటు

**- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది**

**ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి పదవిలో ఉండి మతోన్మాదిగా మాట్లాడడం సిగ్గుచేటని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది అన్నారు. శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానకరంగా విమర్శించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని రాస్తారోకో,నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా చట్టసభల్లోకి వచ్చిన అమిత్ షా బాధ్యత గల కేంద్ర హోంమంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ప్రపంచ దేశాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సూచనలు పాటిస్తుంటే ఈ మతోన్మాదులు అహంకార భావంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. యావత్తు ప్రజానీకం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ దేశం స్వేచ్ఛ,సౌభాగ్యాలతో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందంటే భారత రాజ్యాంగం వలనేనని అన్నారు. వెంటనే అమిత్‌షాను హోంమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తాలుక కన్వీనర్ భరత్,పలుకుంద మండల కన్వీనర్ మల్లికార్జున,యూత్ కన్వీనర్ వెంకట్ రాముడు, రామాంజినేయులు,మల్లికార్జున, పరమేష్,వెంకటేష్,రాజు,సూరి,నాగరాజు, నాగేంద్ర,మల్లేష్, ధనుంజయ, రాజప్ప, యాదగిరి,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జయశ్రీ గ్యాస్ నిర్వాహకులు గ్యాస్ పుల్లయ్య తెలిపారు. పర్యావరణ సంరక్షణ ప్రయాగరాజ్ కుంభమేళా ఒక సంచి ఒక కంచం (స్టీల్ ప్లేట్) ఉద్యమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ విశ్వరూపనగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయం కమిటీ సభ్యులు 30 కంచాలు (స్టీల్ ప్లేట్స్) జయశ్రీ గ్యాస్ నిర్వాహకులు గ్యాస్ పుల్లయ్యకు అందజేశారు.గ్యాస్ పుల్లయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరం అన్నారు. ఒక సంచి, ఒక కంచం ఉద్యమానికి సహకరించి దాతలు సంచులు స్టీల్ కంచాలు అందజేశారని దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు బాణాల గోపాలచారి, వి కృష్ణమాచారి, కె రామాచారి, విశ్వకర్మ పృథ్వి ఆచారి, నాగరాజు, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల తనిఖీ

**నంద్యాల టెక్కె, 20 డిసెంబరు, ప్రభాతవార్త:**
నంద్యాల పరిధిలోని ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వైవీ.మురళీకృష్ణ మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు, సిబ్బందితో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా భవ్య సీడ్స్, బబ్బురి ఆగ్రో ఇండస్ట్రీస్‌లోని రిజిస్టర్లు, పత్రాలు, స్టాక్ వివరాలను డీఏఓ మురళీకృష్ణ పరిశీలించి పలు సూచనలు చేశారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలను మాత్రమే ప్రాసెసింగ్ చేయాలన్నారు. ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీల వారీగా రిజిస్టర్ నిర్వహించాలని, వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని శుద్ధి చేశాక నీటిని పొలాల్లోకి వదలరాదని అలా నీటిని వదిలితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఏఓ హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ చేయడం సహేతుకం కాదు - కేడం సుబ్బరాయుడు

**బనగానపల్లె, డిసెంబర్20, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డికి మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేడం సుబ్బరాయుడు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేడం సుబ్బరాయుడు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వముందే అంటరానితనం నిర్ణయింపబడిన వారికి రిజర్వేషన్లు కులాలకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. భారతదేశంలో సైమన్ కమిషన్ 1928వ సంవత్సరంలో పర్యటించిన సందర్భంగా వివిధ జాతులకు చెందిన వారి దగ్గర నుండి వినతిపత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా బడుగులు ఎదుర్కొంటున్న సామాజిక రుగ్మతల పై మెమొరాండాలను సమర్పించడం జరిగిందన్నారు. దాని వల్ల రెండవ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ బ్రిటన్ దేశం లండన్ నగరంలో 1932వ సంవత్సరంలో జరిగిందన్నారు. ఆ సమావేశానికి మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వెళ్లి తమ అభిప్రాయాలు



తెలియజేయడం జరిగిందన్నారు. ఆ సమావేశాల ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాధించిన హక్కులే కమ్యూనల్ అవార్డు అన్నారు. ఈ కమ్యూనల్ అవార్డు ద్వారా హిందు మతం నుండి నిమ్న జాతుల వారు విడిపోతారని గాంధీ గారు పుణాలోని ఎరవాడ జైలులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. కాంగ్రెస్, గాంధీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మధ్య కుదిరిని ఒప్పందం ద్వారా ఈ రిజర్వేషన్లు రావడం జరిగిందని తెలిపారు. దీనినే పుణ ఒడంబడికంటారన్నారు. ఎస్సీల రిజర్వేషన్లు వర్గీకరణ చేసి పూర్తిగా రిజర్వేషన్ లేకుండా చేయడానికి కుట్రలో భాగమే బాబు జగ్జీవన్‌రావ్ వారసుడిగా మందకృష్ణ మాదిగ రావడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై ఇప్పటి వరకు పార్లమెంట్‌లో చర్చించలేదని, కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ కేంద్ర ప్రభుత్వం ఎటువంటి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కేడం విశ్వం, చిన్నరాయుడు, వెంకటేషులు, జేమ్స్, శిఖామణి, కంబయ్య, ప్రసాద్, భాస్కర్, చిన్న, నాగరాజు, వెంకటేశ్వర్లు, తిరుపాలు, స్వామిదాస్, శివ, కాశీం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s **కాస్మిక్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: డి. నిఖిత భర్త: విజయ చంద్ర** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 83,58,229.79/- (అక్షరాల ఎనభై మూడు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు డెబ్బై తొమ్మిది పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21-09-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.83,88,888.34 (అక్షరాల ఎనభై మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు మండలం మరియు సబ్ రిజిస్ట్రేషన్, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, అప్రూవ్డ్ ఎల్.డిస్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, **ప్లాట్ నెం.8 (ఉత్తర భాగం) లోని 625 చ॥గ॥. హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 06 లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 7 లోని స్థలము, దక్షిణం: ఇదే ప్లాట్‌లో మిగిలిన నగం స్థలము. **కొలతలు:** తూర్పు–పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, **మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.**

తేది: 18-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s **అట్లాంటా ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: శ్రీ రంగనాద్ లింగుట్ల తండ్రి: ఎల్ రంగయ్య** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 48,98,312.14/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల పన్నెండు రూపాయలు మరియు పద్నాలుగు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21-09-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.49,19,103.06 (అక్షరాల నలభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఒక్క వంద మూడు రూపాయల ఆరు పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు మండలం మరియు సబ్ రిజిస్ట్రేషన్, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, అప్రూవ్డ్ ఎల్.డిస్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, **ప్లాట్ నెం.10 (దక్షిణం భాగం) లోని 625 చ॥గ॥. హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 06 లోని స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ప్లాట్‌లో మిగిలిన స్థలము, దక్షిణం: 50 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు– పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.

తేది: 18-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s **ఈడెన్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి రెడ్డిపోగు ఇందిరా ప్రియదర్శిని, భర్త: రెడ్డిపోగు విజయానందం** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 83,46,161.11/- (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఆరు వేల నూట అరవై ఒక రూపాయలు మరియు పదకొండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21-09-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.83,76,785.24 (అక్షరాల ఎనభై మూడు లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయల ఇరవై నాలుగు పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 208/3, అప్రూవ్డ్ ఎల్.డిస్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, **ప్లాట్ నెం.7 (ఉత్తర భాగం) లోని 625 చ॥గ॥లు. హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 06 లోని స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇదే ప్లాట్ (ప్లాట్ నెం.7) లోని మిగిలిన నగం స్థలము. **కొలతలు:** తూర్పు–పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.

తేది: 18-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s **సన్ రైజ్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి. ఎన్.జె. అనురాధ భర్త: ఎన్.వి. జీవన్ జెస్సీ** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 83,37,670.90/- (అక్షరాల ఎనభై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మరియు తొంభై పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21-09-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.83,81,206.81 (అక్షరాల ఎనభై మూడు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల ఆరు రూపాయల ఎనభై ఒక్క పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, అప్రూవ్డ్ ఎల్.డిస్ నెం. 1/69, మొత్తం 625 చ॥గ॥లలో సాయి సన్నిధి రిసార్ట్స్‌లో **ప్లాట్ నెం.8 (దక్షిణం భాగం). హద్దులు:** తూర్పు: ప్లాట్‌నెం. 06 లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ప్లాట్‌లో మిగతా నగం స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.9 లోని స్థలము. **కొలతలు:** తూర్పు – పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం 625 చ॥గ॥.

తేది: 18-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** (1) M/s **ఓజోన్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: మేకల మేరీ నిర్మల, భర్త: ప్రభుదాస్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 82,46,366.01/- (అక్షరాల ఎనభై రెండు లక్షల నలభై ఆరు వేల మూడు వందల అరవై ఆరు రూపాయలు మరియు ఒక్క పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21-09-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.82,76,705.53 (అక్షరాల ఎనభై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల ఐదు రూపాయల యాభై మూడు పైసలు)** మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 208/3, అప్రూవ్డ్ ఎల్.డిస్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, ప్లాట్ నెం.7 (దక్షిణ భాగం) లోని మొత్తం 625 చ॥గ॥. **హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 06లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ప్లాట్‌లో మిగిలిన నగం స్థలము, దక్షిణం: ప్లాట్ నెం. 8 లోని స్థలము. **కొలతలు:** తూర్పు–పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, **మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.**

తేది: 18-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కర్నూలు కెనరా బ్యాంక్

# నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ

- కోసిగి సర్కిల్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్..



**కోసిగి, డిసెంబరు 20, ప్రభాతవార్త**
నేరాలు జరిగిన తరువాత బాధ పడేకంటే నేరాలు జరుగకుండా చూసుకోవడమే ఉత్తమమని ముఖ్యంగా నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలుతీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు..శుక్రవారం జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కోసిగి సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేపట్టారు..ముందుకు తొలిసారి కోసిగి సర్కిల్‌కు వచ్చిన ఎస్పీకి ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐలుచంద్రమోహన్, నిరంజన్‌రెడ్డిలు పోలీసు పెరేడ్ నిర్వహించి స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎస్పీ సర్కిల్ కార్యాలయం చేరుకుని అక్కడి వాతావరణ పరిస్థితులను పరిశీలించారు..కేసుల పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు..అలాగే రికార్డులను పరిశీలించారు.. ముఖ్యంగా పెండింగ్ కేసులు గురించి వాకాబు చేసి వాటి స్థితిగతులుపై ఆరా తీసారు.. నిందితుల అరెస్టులు, కేసుల దర్యాప్తులు వాటిపురోగతి గురించి తీక్షణంగా పరిశీలించారు..అంతేకాక పాతకేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించి వాటి స్థితిగతులను అడిగి తెలుసుకునా న్నరు..అనంతరం ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ పోలీసులు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, గ్రామాల్లో నిరంతరం పర్యటించి నేరంపై వారికి అవగాహన కల్పించాలన్నారు..ముఖ్యంగా నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి నేరాలు జరుగకుండా చూసుకోవాలన్నారు.. స్టేషన్‌అంటే ప్రజల దృష్టిలో దేవాలయం అనే విధంగా పోలీసులు ప్రవర్తించాలని, బాధితులు పోలీసు స్టేషన్ ఆశ్రయించినప్పుడు వారిని విసుగించకుండావారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు..బాల్య వివాహాలను అరికట్టేలా ప్రజల భాగస్వాములను చేసి వాటిని అరికట్టాలన్నారు.. నేరాలు జరిగినప్పుడు ఉరుకులు పరుగులు పెట్టే బదులు అసలు నేరాలు జరుగుకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.. ప్రతి విషయంలోపోలీసులు ప్రజలతో మమేకమై సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు.. ఎస్పీతో పాటు జిల్లా ఎస్‌బి సిఐ ప్రసాద్ ఉన్నారు.. అనంతరం పరిసరాలను పరిశీలించి అక్కడే మొక్కలను నాటారు.. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, కోసిగి పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు..

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో.. అరుదైన ఆపరేషన్



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 20, ప్రభాతవార్తః**
తెలంగాణ రాష్ట్రం మానీపాడు మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన అకాష్ కడుపునొప్పితో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎంఎస్-1 వార్డులో ఈనెల 16న చేరారు. అన్నిరకాల రక్తపరీక్షలు, సిటి స్కాన్ చేసిన తరువాత అతనికి జనరల్ సర్జరీ ఆపరేషన్ థియోటర్‌లో సర్జరీ చేశారు. గత ఆరు నెలల నుండి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. దగ్గరలో ఉన్న ఆసుపత్రుల్లో చూపించేకునేవాడు సరిగా తినక బరువు తగ్గం, రక్తహీనతతో బాధపడుతూ హెచ్‌బి 78ఎం ఉండేను. రెండు రక్తం సీసాలు ఎక్కించినతరువాత ఆపరేషన్ ఫిట్ అయి శుక్రవారం సర్జరీ చేశారు. జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా.పి హరిచరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విజయ్‌బాబు, నరేష్, అబ్దుల్ అహద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేశారు. అత్యంత ఆశ్చర్యకరంగా చిన్నపేగులోకి చిన్నపేగు వెళ్లి భోజనం కిందికి పోకుండా అపేది టర్మినల్ ఇలియమ్ ముందు భాగంలో ఉన్న చిన్నపేగులోకి వెళ్లింది. లోపలికి వెళ్లిన చిన్నపేగును మొత్తం బయటకుతీసి ఇది ఎందుకు లోపలికి వెళ్లిందో వెతకగా అందులో గడ్డ ఉండినది గడ్డ ఉన్న చిన న్నపేగును తీసి మరలా పేగును జతచేశారు. ఇది మెడికల్ బాషలో ఇలియో ఇలియల్ ఇంటసషెష్షన్ అంటారని ప్రొఫెసర్ డా.పి హరిచరణ్ తెలిపారు. మాములుగా చిన్నపేగు పెద్దపేగులోకి వెళ్తుంది కానీ ఇతనికి చాల అరుదుగా వచ్చే ఇంటసషెష న్ వచ్చిందని తెలిపారు. పెద్దవారిలో రావడం అరుదు. అందులో చాల అరుదైన జబ్బురావంతో జనరల్ సర్జన్లు అశ్చర్యం వెలిబుచ్చారు. ఈఆపరేషన్ విజయవంతంగా జరిగిందని వైద్యులు తెలిపారు. ఈఆపరేషనల్ ఎస్-1 వార్డు వైద్యులు డా.హరిచరణ్, డా.విజయ్‌బాబు, డా.నరేష్,డా.అబ్దుల్ అహద్, పిజిలు డా.హీరేష్‌రెడ్డి, డా.ఆనంత్‌నాగ్, డా.సంగీత తదితరులు పాల్గొన్నారు. అత్యంత అరుదైన ఆపరేషన్ చేసినందుకు సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ తదితరులు అభినందించారు.

## యేసుక్రీస్తు కృపతో రాష్ట్రం సుభిక్షం

- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 20,ప్రభాతవార్త:**
యేసుక్రీస్తు ప్రభువు వారి కృప,కరుణ,కటాక్షాలతో మనరాష్ట్రం సుభిక్షంగా ఉందని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గంలోని వివిధ సంఘకాపరుల దంపతులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో ఉన్న అన్నిగ్రామాల క్రైస్తవ సంఘ కాపరుల దంపతులకు క్రీస్తు జన్మదినమైన క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ఈ దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత సమాజంలో క్రైస్తవులు చేసే నిస్వార్థ సేవలు చాలా విలువైనవన్నారు.ఇందుకుగాను సంఘకాపరులు రాఘవేంద్రరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మీ రాజకీయ జీవితం మరింతగా అభివృద్ది చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి,ముత్తురెడ్డి,పల్లెపాడు రామిరెడ్డి,సురేష్‌నాయుడు,నాడిగేని అయ్యన్న,తోవి రామకృష్ణ,ఈరన్న,మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



**కర్నూలు రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్తః**
భూ సమస్యలను రెవిన్యూసదస్సుల్లో పరిష్కరించుకోవాలని కర్నూలు తహాశీల్దార్ ఈ వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండల మునగాలపాడు గ్రామంలో నిర్వహించిన రెవిన్యూసదస్సులో తహాశీల్దార్ మాట్లాడుతూ పాసు బుక్కు, మ్యూటేషన్, సర్వే లాంటి సమస్యలను యూజర్ చార్జీ ఫీజు లేకుండా అన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారం చూపించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అవసరమైన వాటికి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.15ఆర్జీలను అన్‌లైన్ చేసి ప్రింటెడ్ రసీదులు పొందారని అందులో మ్యూటేషన్ 7, భూ సర్వే చేయడానికి 8 ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నెలలోపు సమస్యలు పరిష్కరించేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమం లో మండల సర్వేర్ సుధాకర్, విఆర్వో కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడిఓ కార్యాలయాన్ని.. సందర్శించిన జడ్పీ సిఈఓ



**కర్నూలు రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్తః**
కర్నూలు ఎంపీడిఓ కార్యాలయాన్ని జడ్పీ సిఈఓ నాసరరెడ్డి సందర్శించి సంబధిత అధికారులను ఆయన ఆరాతీశారు. అనంతరం కర్నూలు మండల నందనపల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రభుత్వం చేపట్టే వివిధ సర్వేల గురించి గ్రామ సచివాలయ సిబ్బంది విచారించి అక్కడే నిర్వహిస్తున్న అధార్ శిబిరాన్ని పరిశీలించారు. సర్వేలను త్వరగా పూర్తిచేయాలని పంచాయితీకార్యదర్శిని గ్రామ సచివాలయ సిబ బ్బందిని అదేశించారు. కార్యక్రమంలో ఎంపీడిఓ రఘునాధ్, ఈఓఆర్డీ అనురాధ, నందనపల్లె గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీ గుండెపోటుతో మృతి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్20, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు కూలీ తలారి సుబ్బరాయుడు(51) గుండెపోటుతో శుక్రవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ మేరకు సుబ్బరాయుడు తిమ్మాపురం గ్రామంలో నివసిస్తూ రోజువారి రైతు కూలీ పనికి వెళ్లి జీవనాన్ని సాగించేవారు. తలారి సుబ్బరాయుడు మృతి చెందిన సమాచారాన్ని గ్రామస్థులు తెలుసుకుని సుబ్బరాయుడు భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుబ్బరాయుడు అందరికి అందుబాటులో ఉంటూ రైతు కూలీగా పనిచేస్తూ జీవనం సాగించేవారని సుబ్బరాయుడు మృతి చెందడం తమకు చాలా బాధ కలిగించిందని గ్రామస్థులు పేర్కొన్నారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్



**తుగ్గలి,డిసెంబరు 20,ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పగడిరాయి గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ గుండుమయ్య,రమేష్,డీలర్లు రంగస్వామి,సుంకన్నలతో పాటు మరింతమంది టిడిపి నాయకులతో కలిసి ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన సిసిరోడ్లు,గోకులంషెడ్లను ప్రారంభించారు. ముందుగా వారు సిసిరోడ్డు గోకులం షెడ్డును ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. పగిడిరాయి గ్రామంలో ఉపాధి నిధులతో రూ.10లక్షల వ్యయంతో నూతనంగా సిసిరోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే రైతుల కోసం పశువులకు అవసరమైన గోకులం షెడ్లను రూ.2లక్షల30వేలు వ్యయంతో గోకులషెడ్లను నిర్మించడం జరిగిందన్నారు. గ్రామాలలో సిసిరోడ్లు నిర్మించడం వల్ల గ్రామాల రూపురేఖలే మారిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి,రైతు సంఘం నాయకుడు మనోహర్ చౌదరి,ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు వెంకటపతి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,బర్మా వీరేష్,శ్రీరాములు,మిద్దె వెంకటేశ్వర్లు,అప్ప వేణు,మనోహర్,సర్పంచ్ ఓబులేసు, కొత్తూరు చక్రపాణి,రాతన మైరాముడు,మార్శెల్ల వెంకటరాముడు,బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, జొన్నగిరి బాలన్న,సంఘాల కృష్ణ,గుడిసె గుప్పరాళ్ల సోమశేఖర్‌గౌడ్,కోటేశ్వర్‌గౌడ్,మధుబాబు,గిరిగెట్ల సత్యప్రకాష్,మదీష్,పగిడిరాయి ఫీల్డ్ అసిస్టెంట్ రాము,రంగనాథ్‌రెడ్డి,మహేశ్వర్‌రెడ్డితో పాటు ఏపిడి పక్కీరప్ప,ఏపిఓ హేమసుందర్,ఈసి ప్రదీప్‌కుమార్, క్లస్టర్ టిఏ ఎంకప్ప,టిఏ చంద్రశేఖర్,పిఆర్‌డిఈ ఆది శేషయ్య,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నరేష్‌తో పాటు మరికొంత మంది అధికారులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు,డిసెంబరు 20,ప్రభాతవార్త**
పట్టణంలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఆలూరు యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,ముఖ్య ప్రసంగీకులు ఆదోని మహిమా చర్ ్చ వ్యవస్థాపకులు రవిప్రకాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకంలో ప్రేమను తెలియజేసి మనుషులు సన్మార్గంలో నడిపేందుకు క్రీస్తు జన్మించాడన్నారు. యేసుక్రీస్తు పుట్టినరోజు దేశానికి గొప్ప పండుగ అన్నారు. క్రైస్తవులు ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం పండుగ విశిష్టతను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆనంద్‌రాజ్, తాలుక అధ్యక్ష,కార్యదర్శులు మారెన్న,పాల్,శ్యాంబాబు,ఉపాధ్యక్షులు బేనోహర్ బాబు,సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్,కోశాధికారి ఎసన్న,ఫాదర్ జ్ఞాన ప్రకాష్,టిడిపి జిల్లా నాయకులు బెంగళూరు కిషోర్,ఎంపిపి రంగమ్మ తనయుడు వీరేష్,సంఘ పెద్దలు జాన్,రాజన్న,రాజశేఖర్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- ఆర్డీఓ విశ్వనాథ్



**గడివేముల, డిశంబర్20, ప్రభాతవార్త;**
భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆర్డీఓ విశ్వనాథ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మంచాలకట్టలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. పాల్గొన్న ఆర్డీఓ భూ సమస్యలు ఉన్న వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల భూ సమస్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లపై సాధారణ తనిఖీతో పాటు అకస్మిక తనిఖీలు నిర్వహించాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 20, ప్రభాతవార్తః**
స్కానింగ్ సెంటర్స్‌పై సాధారణ తనిఖీలతో పాటు అకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో అన్‌లైన్‌లో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెవిన్యూవల్ కొరకు ప్రవేశపెట్ట డం జరిగింది. వీటిని జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సభ్యులు పరిశీలించారు. తదుపరి కలెక్టర్ ఆద్వర్యంలో జరిగే జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటి కమిటీ అమోదం కోసం పంపడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ మాటా ్లడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత సరియైన వివాహ వయసుపై అవగాహన కొరకు ఎన్‌జిఓస్ సహకారంతో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల యందు మరియు డిగ్రీ, ఇంటర్, నర్సి ంగ్ కళాశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు జిల్లా నోడల్ అధికారి నాగప్రసాద్, ఎఫ్‌డిపి నోడల్ అఫీసర్ డా.బాలమురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి
- వెల్దుర్తిలో మాజీ సిఎం జగనన్న ముందస్తు జన్మదిన వేడుకలు..

**వెల్దుర్తి,డిసెంబర్20,ప్రభాతవార్త**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో నూతన వైకాపా కార్యాలయాన్ని శుక్రవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైకాపా నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు.నూతన కార్యాలయంలో పూజాకార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఒక రోజు ముందుగానే చేశారు.జగనన్న చిత్రపటంతో ఉన్న పెద్ద కేక్‌ను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా కట్ చేశారు.జగనన్న వైకాపా ప్రభుత్వంలో ప్రతి నెల ప్రతి కుటుం బానికి సంక్షేమపథకాలు ఇచ్చే వారమన్నారు.ఈ కార్యక్రమం లో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,వైకాపా యువనాయ కులు కంగాటి రాంమోహన్‌రెడ్డి,ఎంపిపి రంగడు,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యా ల శైలజదేవరాజ్,ఎంపిటిసి నాయకంటి చిట్టెమ్మ,వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బత్తులరాముడు, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, కమలాకర్, క్రిష్ణగిరి మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు సెమీ క్రిస్మస్ వేడుకల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే



**ఆత్మకూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్తః**
మా సొంత గ్రామానికి చెందిన డాక్టర్ రాయుడు ఇంట్లో వేడుకలు జరుపుకోవడం ఆనందం పేదరికం నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాను అందరి ఆశీస్సులతోనే ఆ దేవుడు ఇచ్చిన వరం ఆత్మకూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త మా సొంత గ్రామానికి చెందిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాయుడు గృహంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జసూర్య పేర్కొన్నారు శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరు పట్టణంలో సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా నా చిన్నప్పటి మా బంధువులతో కలిసి క్రిస్మస్ పండుగను జరుపుకోవడం మంచి శుభ పరిణామం అని తెలిపారు ముందుగా ఎమ్మెల్యే జసూర్యను డాక్టర్ రాయుడు పూలమాలలతో శాలువలతో ఘనంగా సత్కరించారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు పురస్కరించుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు పేదరికంలో ఉండి ఈరోజు నన్ను ఎమ్మెల్యే స్థాయిలో అవకాశం కల్పించిన టిడిపి పార్టీ నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి శివానందరెడ్డి మరియు రాజకీయంగా అన్ని విధాలుగా సహకరించిన ఎమ్మెల్యేగా ముందుకు తీసుకెళ్లిన ఆ కుటుంబానికి రుణపడి ఉంటానని వివరించారు క్రిస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న కుటుంబాలలో నా స్నేహితుడు రాయుడు అని అన్నారు అన్ని పనులు వదిలేసుకొని మా స్నేహితుడు పిలిచిన పిలుపు కోసం ఆత్మకూరు పట్టణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలసాని మహేశ్వర్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాములు భాషపోగు దరగయ్య బుజ్జి మాల మహానాడు నాయకులు శీలం శేషు మల్లయ్య సగినేల రవికుమార్ సీనియర్ పాత్రికేయులు ఈశ్వర్ పుల్లయ్య చంద్రశేఖర్ జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు అరుణ్ కుమార్ కురుకుంద నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## నూతన సిసిరోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

**పత్తికొండ,డిసెంబరు 20,ప్రభాతవార్త**
మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో నిర్మించిన సిసిరోడ్లను ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి ఎడ్లబండిపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు,డిసి పవన్ కళ్యాణ్‌లు గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్,మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,పంచాయతీ కార్యదర్శి దివ్య తదితరులున్నారు.



# రెవెన్యూ సదస్సులో భూమి సమస్యల పరిష్కారం

: భూ రిసర్వే సమస్యలు ఆన్‌లైన్‌లో చిన్న చిన్న తప్పిదాలు సరిదిద్దుతాం : తహాశీల్దార్ రత్నరాధిక




**ఆత్మకూరు,డిసెంబర్20,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించే విదంగా రెవెన్యూ సదస్సులు రిసర్వే సమస్యలపై గ్రామీణ ప్రాంతాలలో రైతులకు, ప్రజలకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార ఐక్యవేదికగా గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆత్మ కూరు మండల తహాశీల్దార్ రత్నరాధిక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిన్నాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ రిసర్వే భూ సమస్యలు పరిష్కారం చేసే దిశగా రిసర్వే నిర్వహించిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు భూముల సమస్యల పరిష్కార మార్గం చూపించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు. రెండో విడతలో భాగంగా రెవెన్యూ సదస్సు పిన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.4 ఫిర్యా దులు వచ్చాయని తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ రిసర్వేలో జరిగిన కొన్ని తప్పిదాలను సరిదిద్దే విదంగా సదస్సులను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. రెవెన్యూశాఖలో జరిగే కొన్ని భూ సమస్యల పరిష్కార కోసం రెవెన్యూ సదస్సులను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసర్వే డిప్యూటి తహ శీల్దార్ ఆంజనేయులు, మండల సర్వేరు రాజ శేఖర్, గ్రామ సర్పంచ్, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.